శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## జాతీయస్థాయి ఒలింపియాడ్ క్వాలిఫయర్ ఇన్ మేథమ్యాటిక్స్ పరీక్షలో సత్తా చాటిన నారాయణ విద్యార్థులు



**నెల్లూరు,అక్టోబరు25 ప్రభాతవార్త-విద్య** హోమీబాబా సెంటర్ ఫర్ సైన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన జాతీయస్థాయి ఒలింపియాడ్ క్వాలిఫయర్ ఇన్ మేథమ్యాటిక్స్ పరీక్ష ప్రథమదశ లో నగరంలోని స్థానిక ధనలక్ష్మీపురంసిఓ విద్యార్థులు వెంకట కౌశిక్‌రెడ్డి, బి.జితేష్‌రెడ్డి, కే.మేఘన్ కార్తికేయ, గోమతినగర్ సిఓ శాఖల్లో చదువుతున్న నిఖిల్,లక్ష్య విద్యార్థులు సత్తాచాటి ద్వితీయ ధశకు అర్హత సాదించారు. స్థానిక పాఠశాలలో విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా మంత్రి పొంగూరు నారాయణ సతీమణి ,నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ పొంగూరు రమాదేవి పాల్గొని విద్యార్థులుకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమే మాటా డుతు తమ విదా ్యర్థులు జాతీయస్థాయి పోటీల్లో ఉత్తమంగా నిలిచి ద్వితీయ దశకు అర్హత సాధించటం సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం సత్తా చాటిన వారు భవిష్యత్‌లో కూడా మరిన్ని విజయాలు సాదించా లని కోరారు. నారాయణ విద్యాసంస్థల జిఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతు విద్యార్థులు విజయం సాదించేందకు కృషిచేసిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్ డీన్ జేకే రాయుడు, ఎజిఎంలు శ్రీనివాసరెడ్డి, రవివర్మ, ప్రిన్సిపాల్స్ సిహెచ్.విష్ణువర్ధన్, ఎంవి.సుధీర్, డీన్స్ హరికృష్ణ, నారాయణరావు, అద్యాపకులు, అద్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ వెల్ఫేర్ డే నిర్వహించిన ఎస్పి



**నెల్లూరు క్రైం, అక్టోబర్ 25, ప్రభాతవార్త** జిల్లాలోని పోలీసు సిబ్బంది సంక్షేమమే ప్రథమ కర్తవ్యంగా భావించి శుక్రవారం జిల్లా ఎస్పి కృష్ణకాంత్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ వెల్ఫేర్ డే నిర్వహించారు. 15 అర్జీలను స్వయంగా స్వీకరించి, వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. పారదర్శకంతో కోరుకున్న చోటుకే ఖాళీల ఆధారంగా కొందరిని బదిలీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అనధికారికంగా గైర్హాజరు కావద్దని సూచించారు. వృత్తిపరమైన, ఆరోగ్యపరమైన, మహిళా కానిస్టేబుల్స్ సమస్యల అర్జీలపై సత్వరమే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. డిపిఓ అధికారులకు ఆయా సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపేందుకు తగు ఆదేశాలు, సూచనలు చేశారు. బదిలీలు, గ్రేడ్ ఇంక్రిమెంట్, బదిలీలు, సస్పెండ్ నుంచి రిలీవ్, సర్వీసు సంబంధిత సమస్యలు, డిప్యుటేషన్, భద్రత, అనారోగ్యం కారణంగా బదలాయింపు సంబంధిత అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు అర్జీలు స్వీకరించారు. సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించి, అపరిష్కృతంగా ఉన్న పనులను తక్షణమే పరిష్కారం నిమిత్తం, తగిన సూచనలు చేసి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని భరోసానిచ్చారు.

## సౌత్ జోన్ ఫీల్డ్ ఇండోర్ ఆర్చరీలో గీతాంజలి విద్యార్థి ప్రతిభ



**కోవూరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త** : కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల అనుబంధ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రథమ సంవత్సరం ఈ సీఈ విద్యార్థి ఆర్. ఆదినారాయణ కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరులో ఈ నెల 20వ తేది జరిగిన సౌత్ జోన్ జాతీ య స్థాయి ఆర్చరీ పోటీల్లో ప్రథమ స్థా నం లో గెలిచి బంగారు పతకం సాధించి తమ కళాశాల పేరు ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేశారని కళాశాల కార్యదర్శి ఎన్. సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక కళాశాల ఆవరణంలో శుక్రవారం జరిగిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు కేవలం చదువే కాకుండా క్రీడల పట్ల కూడా ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. కళాశాల కోశాధికారి వై.విజయశంకర్‌రెడ్డి మాట్లాడుతూ సౌత్ జోన్ పోటీల్లో విజేతగా నిలిచిన ఆదినారాయణ డిసెంబర్ నెలలో ఉత్తరాఖండ్ రాష్ట్రంలో జరగనున్న అఖిల భారత స్థాయి ఆర్చరీ పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారన్నారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అశోక్‌కుమార్ మాట్లాడుతూ ఆర్చరీ అనేది ఒక అరుదైన క్రీడ అని, ఈ క్రీడ వలన కంటి చూపు, ఏకాగ్రత, మెదడు చురుకుదనంగా పనిచేస్తుందన్నారు. తమ కళాశాల క్రీడలకు ఇస్తున్న ప్రాధాన్యతకు తమ విద్యార్థులు సాధిస్తున్న ఈ క్రీడా విజయాలే నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. మహేంద్రబాబు, విభాగాధిపతులు, విద్యార్థులు ఉన్నారు.

## మందుల వాడకంలో నిర్లక్ష్యం తగదు



**కోవూరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్న వారు మందుల వాడకంలో నిర్లక్ష్యం చూపకుండా క్రమం తప్పకుండా వాడుకోవాలని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నిరంజన్ తెలిపారు. కోవూరు పంచాయతీ పరిధిలోని సచివాలయం-3లో శుక్రవారం ఎఫ్‌ఈసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని సమపాళ్లలో తీసుకోవాలన్నా రు. గర్భవతులు పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు అందించడం వలన చిన్నారుల్లో వ్యాధి నిరోధక శక్తి ఘననీయంగా పెరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని తల్లులు తల్లిపాల విశిష్టతను పూర్తిస్థాయిలో తెలుసుకోవాలన్నారు. ఈ సందర్భంగా రోగుల ఇంటికి వెళ్లి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ రాజశేఖర్‌ను అభినందించిన ఎస్పీ కృష్ణకాంత్



**కందుకూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త** 9వ ఆల్‌ఇండియా పోలీసు జూడో క్లష్టర్ గేమ్స్-2024లో రెండో బహుమతి సాధించిన కందుకూరు రూరల్ పోలీసు స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.రాజశేఖర్‌ను నెల్లూరు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ శుక్రవారం అభినందించారు. రైతు కుటుంబంలో జన్మించిన మస్తాన్‌రెడ్డి కుమారుడు రాజశేఖర్‌కు పెన్ కాక్ సిలాట్ విభాగంలో రెండో స్థానం సాధించిన సందర్బంగా సిల్వర్ మెడల్, సర్టిఫికేట్, రెండు లక్షల నగదు, రెండు ఇంక్రిమెంట్లు ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. ఇంతకముందు ఆంధ్రప్రదేశ్ డీజీపీ రాజశేఖర్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ కృష్ణకాంత్ మాట్లాడుతూ జూన్ 24 నుంచి 30వరకు అస్సాం పోలీసు ఆధ్వర్యంలో గౌతమిలో తొమ్మిదో ఆల్ ఇండియా పోలీసు జూటో క్లష్టర్ గేమ్స్-2024 దేశ వ్యాప్తంగా పోలీసులకు నిర్వహించిన పోలీసు గేమ్స్ నందు కందుకూరు రూరల్ హెడ్ కానిస్టేబుల్ ఎం.రావేఖర్‌కు సిల్వర్ మెడల్ రావడం నెల్లూరు జిల్లా పోలీసు వారికి ఎంతో గర్వకారణం అని అన్నారు.

## మాజీ ఎమ్మెల్యేను అభినందించిన నేతలు



**కోవూరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** వైసీపీ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన మాజీ మంత్రి ప్రసన్నకుమార్‌రెడ్డిని శుక్రవారం వారి నివాసంలో కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీకి సంబంధించిన జలజీవన్ మిషన్ మాజీ చైర్మన్ గోపిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఎస్‌కే అహ్మద్‌లు కలిసి పుష్పగుచ్ఛంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నేతలు భాస్కర్ , నాగార్జున, తులసీకృష్ణ, అనిల్, సర్దార్‌బాషా, నజీర్ ఉన్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం,అక్టోబర్25ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శుక్రవారం 21,467క్యూసెక్కుల వంతున వరదప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 62,786టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్‌ఎఫ్‌సికి 5, ఎన్‌ఎఫ్‌సికి 300, పెన్నాడెల్టాకు 50, కండలేరు వరదకాలువకు పదివేల క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 98.436మీటర్ల మేర నీటిమట్టం నమోదైనట్లు జలాశయం అధికారులు తెలిపారు.

# ఉచిత ఇసుకపై కలెక్టరేట్ వద్ద వైసిపి ఆందోళన

### వైసిపి ఆధ్వర్యంలో వీఆర్‌సి నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ, ధర్నా
### ఉచిత ఇసుక హామీ నీరుగారిందని ధ్వజం
### కేసులకు బెదిరింపులకు భయపడేది లేదు
### మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి






**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త** గత ఎన్నికల సమయంలో చంద్రబాబు ఉచిత ఇసుక ఇస్తామని హామీ ఇచ్చి మాట తప్పారని ప్రజలను నిండా మోసం చేశారని విమర్శిస్తూ భవన నిర్మాణ కార్మికులకు అండగా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నెల్లూరు కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక విఆర్‌సి సెంటర్ ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్ వరకు ఈ ర్యాలీ సాగింది. కలెక్టరేట్ వద్ద ఆందోళన చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ కార్తీక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు అనేక మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పారని ధ్వజమెత్తారు. ఉచిత ఇసుక విధానం అధికార పార్టీ నేతలు జోబులు నింపుతున్నారు తప్ప పేద ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అధికార పార్టీ నేతలు ఇసుకను కొల్లగొట్టి చెన్నై, బెంగళూరుకు తరలిస్తూ కోట్ల రూపాయిలు గడుస్తున్నారని విమర్శించారు. ఇసుక రీచ్‌లోకి వెళ్లి ఉచిత ఇసుక తెచ్చుకోవాలంటే చంద్రబాబు గాని తెలుగుదేశం పార్టీ స్టిక్కర్లు వుంటేనే తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నేరుగా నదుల్లో ఇసుకను దోచుకునే హక్కు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ ఖజానాకు 750 కోట్లు కేవలం ఇసుక ద్వారానే లభించిందన్నారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని ఇసుక దోపిడిని ఆపాలన్నారు. లేనిలక్షంలో ప్రజల తరపున తమ ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వంద రోజుల్లోనే తెలుగుదేశం పార్టీ భ్రష్టు పట్టిపోయిందని ప్రజలు తెలుగుదేశం పార్టీకి ఎందుకు ఓటు వేసామా అని బాధపడే రోజులు వచ్చాయన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు మంచి ఉచిత, ఇసుక మద్యం పాలసీలు మటుకు అమలు చేసి టిడిపి నాయకులకు అప్పగించారన్నారు. గ్రామాల్లో ఇష్టారాజ్యంగా బెల్ట్ షాపులను ఏర్పాటు చేస్తున్నారని దీంతో మహిళలు పెద్ద ఎత్తున ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో జడ్పి చైర్మన్ ఆనం అరుణమ్మ, ఎమ్మెల్సీలు చంద్రశేఖర్ రెడ్డి, మేరిగ మురళి, మాజీ ఎమ్మెల్యేలు మేకపాటి విక్రమ్ రెడ్డి, నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, కిలివేటి సంజీవయ్య, కందుకూరు ఇంచార్జి బుర్రా మధుసూదన్, మేకపాటి రాజగోపాల్ రెడ్డి, నెల్లూరు రూరల్ వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆనం విజయ్ కుమార్ రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్లు ఏసునాయుడు, పేర్నటి కోటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
### పార్టీ బలోపేతానికి సభ్యత్వ నమోదు కార్యక్రమం
### భారీగా హాజరైన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు




**కందుకూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త** కందుకూరు పట్టణంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు అవగాహన, కార్యక్రమంలో పాల్గొన్న కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు. ముందుగా దివంగత నేత నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే, టీడీపీ నాయకులు. టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నేడు 26వ తేదీ నుంచి సభ్యత్వ నమోదు ప్రారంభమవుతుందని, పార్టీ బలోపేతానికి ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. నారా చంద్రబాబునాయుడు ముందు చూపుతో పార్టీ కార్యకర్తల కోసం సభ్యత్వ కార్యక్రమం తీసుకువచ్చారని తెలిపారు. సభ్యత్వం తీసుకున్న తర్వాత కార్యకర్తకు దురదృష్టవశాత్తు మరణం సంభవిస్తే కార్యకర్త కుటుంబానికి ప్రమాద భీమా కింద గతంలో 2 లక్షలు ఉండగా ప్రస్తుతం ప్రమాద భీమాను రూ.5లక్షలు పెంచడం జరిగిందని, సహజంగా మరణించినచో మట్టి ఖర్చులకు రూ.10వేలు అందించడం జరుగుతుందని తెలిపారు. మన నియోజకవర్గాన్ని సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పార్లమెంటులో మొదటి స్థానంలో రాష్ట్రంలో సముచిత స్థానంలో నిలిచేందుకు కృషి చేద్దామన్నారు. సభ్యత్వన మోదు కార్యక్రమంలో క్రియాశీలకంగా పని చేసిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత లభిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ విజయానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు అన్ని విధాలుగా అండగా నిలబడతానని, మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహకారంతో, యువనాయకులు నారా లోకేష్ సహకారంతో నియోజకవర్గ ప్రజల సహకారంతో నియోజకవర్గ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పట్టణ టీడీపీ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, కంద్రా మాల్యాద్రి, పార్టీ నాయకులు షేక్ రఫీ, చిలకపాటి మధుబాబు, పట్టణ గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక దృష్టి పెట్టండి



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త** జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థుల సంక్షేమానికి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ బి. పద్మావతి అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ సంక్షేమ శాఖల అధికారులతో వసతి గృహాల సంక్షేమ అధికారులు, వార్డెన్లతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ మాట్లాడుతూ రాష్ట్రంలో 2000 సంవత్సరంలో పిల్లల సంరక్షణ చట్టాన్ని ప్రభుత్వం అముల్లోకి తీసుకురావడం జరిగిందన్నారు. బాలల సంరక్షణ చట్టాలను క్షేత్రస్థాయిలో అమలు చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె చెప్పారు. రాష్ట్రంలో బాలల హకునకల పరిరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహాల్లో పిల్లలు అనేక హింసలకు, మానసిక వేధింపులకు గురవుతున్నారన్నారు. రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహాల్లో అధికారులు పిల్లలను ప్రత్యేక శ్రద్ధతో చూడాలన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో ఉండే పిల్లలకు పాఠశాలల్లో పాఠ్యాంశాలతో పాటు బాలల చట్టాలపై కూడా అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహాల్లో తప్పనిసరిగా ఫిర్యాదుల బాక్సులను ఏర్పాటు చేయాలని చెప్పారు. సంక్షేమ వసతి గృహాల్లో పిల్లలకవసరమైన మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఆమె అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసులు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ప్రమీల, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ప్రసన్న, సంక్షేమ వసతి గృహాల అధికారులు, హాస్టల్ వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ ఖర్చుతో మోకాలి మార్పిడిలు

### దిగ్విజయంగా 300లు రోబోటిక్ శస్త్రచికిత్సలు
### ఈఅవకాశం 6 నెలలు మాత్రమే




**నెల్లూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త - వైద్యం** కార్పొరేట్ హాస్పిటల్స్‌కి ధీటుగా మా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో పేదలకు సైతం అతి తక్కువ ఖర్చుతోనే రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలను అందిస్తున్నట్లు అపోలో ఆసుపత్రి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ వైద్యుడు శ్రీరామ్ సతీష్ తెలిపారు. శుక్రవారం నగరంలోని అపోలో హాస్పిటల్‌లో రోబోటిక్ మోకాలు మార్పిడి శస్త్ర చికిత్సలు విజయవంతంగా 300 పూర్తి చేసుకున్న సందర్భంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ సతీష్ మాట్లాడుతూ ఇప్పటికే సాధారణ మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలు 3000 పైగా విజయవంతంగా పూర్తి చేశామన్నారు. అపోలో ఆసుపత్రిలో రోబోటిక్ మోకాళ్ల మార్పిడి శస్త్ర చికిత్సలు ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు 300కు పైగా రోబోటిక్ మోకాలు మార్పిడి శస్త్ర చికిత్సలను దిగ్విజయంగా పూర్తి చేసినట్లు ఆయన వివరించారు. మోకాలు మార్పిడికి వచ్చే రోగులకు అందుకు సంబంధించిన పరీక్షలను ఉచితంగా చేస్తున్నామన్నారు. ఆర్థోపెడిక్ సీనియర్ సర్జన్లు డాక్టర్ విలేకానందరెడ్డి, డాక్టర్ శశిధర్‌రెడ్డి మాట్లాడారు. రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలను విజయవంతంగా చేయడంలో నెల్లూరు అపోలో హాస్పిటల్ అగ్రగామిగా ముందుకు వెళ్తుందని చెప్పారు. ఈ నేపథ్యంలోనే నెల్లూరు అపోలో హాస్పిటల్‌లో రోబోటిక్ సాయంతో మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. రోబోటిక్ సాయంతో శస్త్ర చికిత్సలు 100 శాతం ఖచ్చితత్వంగా ఉంటాయని పేర్కొన్నారు. అంతే కాకుండా అతి తక్కువ రక్త స్రావంతో పాటు శస్త్ర చికిత్సకు సంబంధించిన మచ్చలు కూడా ఉండవన్నారు. శస్త్ర చికిత్స తర్వాత నొప్పి కూడా చాలా తక్కువగా ఉంటుందని, వేగంగా కోలుకోవచ్చునని చెప్పారు. శస్త్ర చికిత్స తర్వాత హాస్పిటల్‌లో ఎక్కువ రోజులు కూడా ఉండాల్సిన అవసరం లేదని వైద్యులు వెల్లడించారు. రోబోటిక్ సర్జరీతో కింద కూడా కూర్చోగలన్నారు. ఊబకాయం ఉన్నవారే కింద కూర్చోలేరని తెలిపారు. అది సాధారణమన్నారు. రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్ర చికిత్స 100 శాతం సురక్షితమని, నెల్లూరు అపోలో హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్న ఈ శస్త్ర చిక్సితలను రోగులు సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వారితో పాటు ఆసుపత్రి యూనిట్ హెడ్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల సంఘీభావ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త కందుకూరు** పట్టణంలోని పోలీసు అమరవీరుల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కందుకూరు సబ్ డివిజనల్ అధికారి సీహెచ్ వి.బాలసుబ్రహ్మణ్యం, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు సబ్ ఇన్‌స్పెక్టర్లు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు ఆధ్వర్యంలో పట్టణ పోలీసు స్టేషన్ వద్ద నుండి ఎన్టీఆర్ బొమ్మ వరకు సంఘీభావ ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రజలు సుఖశాంతులతో జీవిస్తున్నారంటే పోలీసు శాఖ ముఖ్య భూమిక పోషిస్తుందని తెలిపారు. వారి విధుల నిర్వహణలో తమ కుటుంబాలకు సైతం దూరంగా ఉండి శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నారని, ప్రతి ఒక్కరూ పోలీసు విధులకు సహకరించే మనస్తత్వం కలిగి ఉండాలని ప్రజలను కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వంలో పోలీసులు శాంతి భద్రతను కాపాడటంతో పాటు సమాజంలో ప్రతి ఒక్కరికి తాము అండగా ఉన్నామనే విధంగా తమ సేవలను అందజేస్తున్నారని కొనియాడారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం పోలీసు వ్యవస్థని మరింత బలోపేతం చేసి ప్రజలకు అనేక సేవలు అందించేలా కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఆసుపత్రికి రూ. 5 లక్షలు జరిమానా

### రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రెండు శస్త్ర చికిత్సలు
### వైద్యుల నిర్లక్ష్యంతో ఓ కూలీకి అరచేతి పక్షవాతం
### 5 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని ఆసుపత్రి యాజమాన్యానికి ఆదేశం
### ఉమ్మడి నెల్లూరు జిల్లా వినియోగదారుల
### కోర్టు న్యాయమూర్తి జింకా రెడ్డి శేఖర్ తీర్పు



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త** వైద్యుల నిర్లక్ష్యంపై శుక్రవారం ఉమ్మడి నెల్లూరు జిల్లా వినియోగదారుల కోర్టు న్యాయమూర్తి జింకా రెడ్డి శేఖర్ తీర్పు ఇచ్చారు. ఓ రోగి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి అరచేతి పక్షవాతానికి కారణమైనట్లు నిర్ధారించి బాధితుడికి రూ. 5 లక్షలు నష్టపరిహారం చెల్లించాలం టూ నెల్లూరు నారాయణ ఆసుపత్రి యాజమాన్యాన్ని ఆదేశిం చారు. వివరాల్లోకి వెళితే.. నెల్లూరు కొడవలూరుకు చెందిన షేక్ మక్సూద్ భవన నిర్మాణ కూలీగా జీవనం సాగించేవాడు. 2009 నవంబరు 28న పని చేస్తుండగా కింద పడటంతో నెల్లూరు నారాయణ ఆసుపత్రిలో చేరాడు. అతడిని పరీక్షించిన తరువాత ఓ వైద్యుడు శస్త్ర చికిత్స చేసుకోవాలని సూచించగా డిసెంబర్ 1న లాంగ్ బోన్ ఫ్రాక్చర్‌కు శస్త్ర చికిత్స చేయించు కున్నాడు. 2009 డిసెంబర్ 12న డిశ్చార్జ్ అయ్యాడు. డిశ్చార్జ్ తరువాత విపరీతమైన చేతి వాపు నొప్పితో ఫిబ్రవరి నెలలో నారాయణ హాస్పిటల్‌కు వెళ్ళగా పరీక్షించిన తరువాత బాధితుడికి రేడియల్ నరాల యొక్క న్యూరోప్రాక్సియా వచ్చిందని నిర్ధారించారు. ఇంకో సారి శస్త్ర చికిత్స చేయాలని సూచించగా బాధి తుడు 2010 ఫిబ్రవరి 26న మరలా రెండు సారి శస్త్ర చికిత్స చేయించుకున్నాడు. రెండవ సారి శస్త్ర చికిత్స చేయించుకున్న తరువాత కూడా ఫలితం లేకపోయింది. బాధితుడికి అరచేతి పక్షవాతం వచ్చింది. ఆ తరువాత అదే ఆసుపత్రిలో ఫిజియోథెరఫి చేయించుకున్నా ఫలితం లేకపోవడంతో బాధితుడు వినియోగదారుల కోర్టును ఆశ్రయించాడు.

**వినియోగదారుల కోర్టులో విచారణ...**మొదటి శస్త్ర చికిత్స తరువాత వైద్యుడు సూచించిన జాగ్రత్తలు, నియమాలు పాటించకపోవడంతో బాధితుడుకు న్యూరో ప్రాక్సియా వచ్చిందని ఆసుపత్రి సూపరింటెండెంట్, రెండవ శస్త్ర చికిత్స చేసిన వైద్యుడు కోర్టుకు తెలిపారు. రెండవ శస్త్ర చికిత్సకు ముందు బాధితుడికి శస్త్ర చికిత్స తరువాత కాంప్లికేషన్స్ వస్తాయని వివరించి హైరిస్క్ కన్సెంట్ ఫార్మ్ మీద బాధితుడి, అతని భార్య వద్ద నుండి సంతకం తీసుకున్న తర్వాతే చికిత్స చేశామని, శస్త్ర చికిత్స చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకున్నామని, అయినా కాంప్లికేషన్స్ వచ్చాయని తెలిపారు. న్యాయమూర్తి కేసు షీట్స్, ఆపరేషన్ నోట్స్, హై రిస్క్ కన్సెంట్ ఫార్మ్‌లను కోర్టులో సమర్పించమని అడగగా ఆసుపత్రి యాజమాన్యం సమర్పించలేదు. మొదటి శస్త్ర చికిత్స చేసిన వైద్యుడు విచారణకు హాజరు కాలేదు. ఆసుపత్రి యాజమాన్యం బాధితుడి పై చేసిన నిందలను డాక్యుమెంట్‌ల ద్వారా నిరూపించలేదని తీర్పులో పేర్కొన్నారు. బాధితుడు కోర్టుకు సమర్పించిన మెడికల్ ఓపీనియన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన వికలాంగుల సర్టిఫికెట్, గుర్తింపు కార్డును పరిశీలించిన న్యాయమూర్తి రెడ్డి శేఖర్ ఆపరేషన్ తరువాత వైద్యుల నిర్లక్ష్యంతో వచ్చిన ట్రామా వల్లనే బాధితుడికి అరచేతి పక్షవాతం వచ్చిందని నిర్ధారించాడు.

**రూ. 5 లక్షలు జరిమానా..** బాధితుడు నారాయణ ఆసుపత్రిలో మందులకు, శస్త్ర చికిత్స తరువాత చేసుకున్న ఫిజియోథెరపీకు రూ. 1490లు చెల్లించినట్లు బిల్లులు సమర్పించాడు. దీంతో బాధితుడి వద్ద నుంచి తీసుకున్న రూ. 1490 శారీరక, మానసిక వేదనకు గాను బాధితుడికి రూ. 5 లక్షలు మొత్తం రూ. 5,01,490లు నష్టపరిహారం, కోర్టు ఖర్చుల నిమిత్తం రూ. 10 వేలు బాధితుడికి చెల్లించాలని శుక్రవటం నెల్లూరు నారాయణ ఆసుపత్రి యాజమాన్యాన్ని ఉమ్మడి నెల్లూరు జిల్లా వినియోగదారుల కోర్టు న్యాయమూర్తి జింకా రెడ్డి శేఖర్ ఆదేశిస్తూ తీర్పు వెలువరించారు. 45 రోజుల్లో పరిహారం చెల్లించకపోతే తీర్పు వెలువడిన తేది నుంచి 9 శాతం వడ్డీతో మొత్తాన్ని చెల్లించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. తీర్పు కార్యక్రమంలో సభ్యురాలు బాలసుధ పాల్గొన్నారు.

## ఫైర్‌వర్క్సషాపును ప్రారంభించిన ఎమ్మెల్యే



**వలేటివారిపాలెం అక్టోబరు 25, ప్రభాతవార్త** మండలంలోనికాకుటూరు వద్ద శుక్రవారం ఫైర్‌వర్క్సను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగశ్వరరావు ముఖ్యఅతిదిగా పాల్గొని ఫైర్‌వర్క్సను రిబ్బను కత్తిరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు తెదేపా నేతలు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి-జిల్లా మలేరియా అధికారి




**వలేటివారిపాలెం అక్టోబరు 25, ప్రభాతవార్త** ప్రజల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారిణి హుస్సేనమ్మ ప్రజలకు సూచించారు. ఇటీవల అమ్మపాలెం, కాకర్లపాలెం గ్రామాల్లో విషజ్వరాలు విజృంభిస్తున్నాయి.ప్రజలు వైద్యశాలల చుట్టూతిరుగుతూ అనేక వ్యయప్రయాసలకు గురవుతున్నారు.ఆర్ధికంగా శారీరకంగా మానసికంగా ఆర్ధికంగా అనేక రుగ్మతలకు గురవుతున్నారు.ఈ మేరకు పలు పత్రికా కథనాలు ప్రచురితమైనాయి.దీంతో స్దానికాధికారులతోపాటు జిల్లా అధికారులు అప్రమత్త మైనారు.బాధిత గ్రామాల్లో పర్యటించారు.అమ్మపాలెంలో స్దానిక మెడికల్ ఆఫీసర్ మణిదీపిక ఆధ్వర్యలోశుక్రవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు.జిల్లా అధికారులు సైతం ఈ శిబిరంలో పాల్గొన్నారు.ఈ సంద ర్బంగా హుసేనమ్మ అమ్మపాలెం వైద్యశిబిరంలో పాల్గొని పలు సలహాలు సూచనలు చేశారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు,ఏ చిన్న ఆరోగ్య సమస్య ఎదరైన వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆమె ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్దానిక వైద్యాధికారిణి మణిదీపిక, కందుకూరు డిప్యూటీ డీఎంఅం డ్‌హెచ్‌వో ప్రియంవద,మండల కమ్యూనిటీ హెల్త్ అధికారి పి.శివరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## మూడు రోజులపాటు ఆధార్ ప్రత్యేక శిబిరం



వలేటివారిపాలెం అక్టోబరు 25, ప్రభాతవార్త మండలంలో బుధ,గురు,శుక్రవారాలలో వలేటివారిపాలెం,చుండి, పోకూరు గ్రామాల్లో ఆధార్ సేవల నిమిత్తం ప్రత్యేక శిబిరాలను నిర్వహించారు. స్దానిక ఎంపీడీవో నరేంద్రదేవ్ ఆధ్వర్యంలో వలేటివారిపాలెలో సచివాలయంలోనూ, చుండిలో మోడల్ స్కూలులోనూ, పోకూరులో హైస్కూలులోనూ ఈ క్యాంపులు ఏర్పాటుచేశారు.అయితే ఒకే ఒక్క ఉద్యోగిని ఇందుకు కేటాయించడంతో ఈ క్యాంపుల వలన ప్రజలకు పెద్దగా ఉపయోగపడలేదు.ఈ కార్యక్రమ వివరాలు పూర్తిస్దాయిలో తెలియదని పలువురు వాఖ్యానించారు.వాస్తవానికి సచివాలయ సిబ్బందికి ఎంపీడీవో నుంచి ఇందుకు సంబందించి ప్రచార ఏర్పాటుకు ఆదేశాలు అందినా క్షేత్రస్దాయిలో అవి అమలు కాలేదు. దీంతో ప్రజలకు పూర్తి సమాచారం వెళ్లకపోవడంతో పెద్దగా జనం రాలేదు. తిరిగా మరలా నిర్వహించాలని పలువురు విజ్ఞప్తిచేస్తున్నారు.

# వక్ఫ్‌బోర్డు భూములు అప్పగింత





ఉలవపాడు, అక్టోబర్ 25, ప్రభాతవార్త మండలంలో సుమారు 15 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న వక్ఫ్‌బోర్డు భూములు ఎట్టకేలకు అందజేశారు. కే.రాజుపాలెంలోని సర్వేనంబర్ 304లో 39.64 ఎకరాల వక్ఫ్‌బోర్డు భూములను స్థానికంగా 22 మంది ఐతులు సాగు చేసుకుంటున్నారు. దీనిపై కొన్ని సంవత్సరాలుగా రైతులకు వక్ఫ్‌బోర్డు మద్య వివాదం జరుగుతుంది. చివరికి ఆభూములను వక్ఫ్‌బోర్డుకు చెందినవిగా రెవెన్యూ అధికారులు జిల్లా వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ ఎస్‌కే ఖుదావన్‌కు అప్పగించారు. రైతులు ఆందో ళనకు దిగుతారని స్థానిక ఎస్సై అంకమ్మ బం దోబస్తు ఏర్పాటు చేశారు. ఆత్మకూరులో గ్రామసభః మండలంలోని ఆత్మకూరు గ్రామంలో రీ సర్వే గ్రామ సభ శుక్రవారం జరిగింది. తహశీల్దార్ లావణ్య రీ సర్వే సమయంలో రైతులు తమ భూములకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే అర్జీలు ఇవ్వవచ్చని తెలిపారు. 45 మంది రైతులు భూ సమస్యలపై అర్జీలు సమర్పించారని వాటిని అతి త్వరలో పరిష్కరిస్తానని తహశీల్దార్ రైతులకు తెలిపారు.

## ఎమ్మెల్యే సహకారంతో మినరల్ వాటర్ పున ప్రారంభం



కొడవలూరు (విడవలూరు), అక్టోబర్ 24, ప్రభాతవార్త మండలం నార్త్ రాజుపాలెం గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ సంవత్సరం నుండి నిరుపయోగంగా ఉండడంతో గ్రామ నాయకుడు బండి కిరణ్ కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించి, విపిఆర్ టీంను పంపించి వాటర్ ప్లాంటుకు మరమ్మతులు చేయించారని ఆయన తెలిపారు. కోరుకుంటే కోర్కెలు తీర్చే దేవుడైన ఆలస్యం చేస్తాడేమో గాని సమస్యలను తెలిపిన వెంటనే పరిష్కారం చేసేది ఎవరంటే కోవూ రు ఎమ్మెల్యే అని కొనియాడారు. గ్రామ ప్రజల తాగునీటిని కష్టాలు తీర్చిన ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు.

## కోవూరులో పారిశుధ్య పనులు చేపట్టిన సర్పంచ్ ఆవుల మాధవరావు



కందుకూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త మండలం లోని కోవూరు పంచాయతీలో శుక్రవారం సర్పంచ్ ఆవుల మాధవరావు ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం దృష్ట్యా పంచాయతీ పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు మాధవరావు తెలిపారు. అన్ని వీధుల్లో బ్లీచింగ్ ఫౌడర్ చల్లించారు. ఇటీవల కురిసిన వర్షాలకు సీజనల్‌వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున గ్రామంలోని అన్ని వీధుల్లో బ్లీచింగ్ ఫౌడర్ చల్లించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలనిసూచించారు.పంచాయతీ కార్యదర్శి నరసింహ పాల్గొన్నారు.

## మెడికల్ షాపులను తనిఖీ చేసిన డ్రగ్ ఇన్‌స్పెక్టర్

**ఉలవపాడు, అక్టోబర్ 25, ప్రభాతవార్త** ఉలవపాడులో రెండు మెడికల్ షాపులను జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ వెంకటకృష్ణ శుక్రవారం తనిఖీ చేశారు. ఓ మెడికల్ షాపులో ఫార్మసిస్టు లేకపోవడంతో ఆ మెడికల్ దుకాణదారులపై పై అధికారులకు రిపోర్టు పంపుతామని తెలిపారు. మెడికల్ షాపులో కొనుగోలు అమ్మకపు బిల్లులను వినియోగదారులు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని సూచించారు.

## రైలు కిందపడి వ్యక్తి మృతి

**నెల్లూరు క్రైం, అక్టోబర్ 25, ప్రభాతవార్త** ప్రమాదవశాత్తు రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన స్థానిక మాగుంట లేఔట్ అంర్ బ్రిడ్జి సమీపంలో రైల్వే ట్రాక్ పై శుక్రవారం చోటు చేసుకుంది. మృతుడికి సుమారు 55 ఏళ్ల వయసు ఉంటుందని, తెలుపు రంగు చొక్కా, ఎరుపు, వసువు గళ్ళు గల టవల్ ధరించి ఉన్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి రైల్వే ఎస్ఐజి మాలకొండయ్య కేసు దర్యాప్తు చేపట్టారు.

## విద్యార్ధి అకాలమృతికి సెలవు ప్రకటించిన కళాశాల యాజమాన్యం

**బిట్రగుంట,అక్టోబర్25,ప్రభాతవార్తః** బోగోలు మండలం కడనూతల ఆర్‌ఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం రాత్రి రోడ్డు ప్రమాదంలోఇంజనీరింగ్ నాల్గవసంవత్సరం విద్యార్ధి దనియాల విజయకుమార్ అకాలమృతిచెందడంతో శుక్రవారం కళాశాల యాజమాన్యం కళాశాలకుసెలవు ప్రకటించింది.అనంతరం కళాశాల కరస్పాండెంట్ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డితో సహా ప్రిన్సిపాల్ పివిఎన్ రెడ్డి అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్ధి అకాల మృతికి తీవ్ర సంతాపం వ్యక్తంచేస్తు వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాడ సానుబూతిని తిలియజేశారుఈసందర్బంగ కరస్పాండెంట్ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతు ప్రతి విద్యార్ధిని,విద్యార్ధులు ప్రయాణించేటపుడు రోడ్ భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలన్నారు.కాగ ఇదే ప్రమాదంలో తీవ్రంగ గాయపడ్డ మరో విద్యార్ధిని మెరుగైన చికిత్సకోసం నెల్లూరులోని ప్రవేటుఆసుపత్రికి తరలించారు.మృతిచెందిన విజయకుమార్ మృతదేహానికి శవపరీక్ష నిమిత్తం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్టు బిట్రగుంట ఎస్ఐ భోజ్య తెలిపారు.

## పందుల పెంపకం దారులకు డెడ్‌లైన్



బుచ్చి అక్టోబర్ 26 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ పరిధిలోని శాంతినగర్,గాంధీనగర్, మంగలి కట్ట ప్రాంతాల్లో ఆక్రమణ స్దలాల్లో పందుల పెంపకం దారులు తమ నివాసాలు ఖాళీ చేసేయాలని గత ఆరు నెలలుగా హెచ్చరికలు జారీ చేయడం జరుగుతుంది. రామచంద్రాపురంలో తాత్కాలికంగా కేటాయించిన ఇందిరమ్మ కాలనీలో నివాసాలు ఏర్పాటు చేసుకోవాలని, ఇంకొందరికి ముందస్తుగా మంజూరు చేసిన ప్రభుత్వ కాలనీల్లో నివాసాలు ఏర్పాటు చేసుకోవాలని ఎట్టి పరిస్థితుల్లోను సోమవారం నాటికి ఖాళీ చేసి మీకు కేటాయించిన స్దలాలకు వెళ్లి నివాసాలు ఏర్పాటు చేసుకోవాలని లేదని యెడల శాంతి భద్రతల దృష్ట్యా పోలీస్ భద్రత బలగాల సమక్షంలో బలవంతంగా ఖాళీ చేయించడం జరుగుతుందని కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి హెచ్చరించారు. అనంతరం స్టేషన్ ఆఫీసర్ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతు ఆక్రమణకు గురైన భూమిని ఖాళీ చేయాలని గతంలో కమీషనర్ ఆదేశాలు జారీ చేశారని సోమవారం వరకు గడువు ఇచ్చామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కల్పించే అంశాలను సహించబోమని అన్నారు. కమీషనర్ ఆదేశాలు పాటించకుంటే చర్యలు తీసుకుంటామన్నారు. చట్టాన్ని ఎవ్వరు చేతుల్లోకి తీసుకునేందుకు వీలు లేదు. సమస్యను సామరస్యంగా పరిష్కరించేందుకు సహకరించాలని అన్నారు.




## పెరుమళ్ళపాడులో రెవిన్యూ సదస్సు




చేజర్ల అక్టోబర్ 26 ప్రభాతవార్త చేజర్ల మండలంలోని పెరుమళ్ళపాడు గ్రామంలో శుక్రవారం రీ సర్వే సంబంధించి భూ సమస్యలపై ఇన్‌చార్జి తాహసిల్దారు మస్తానయ్య అధ్యక్షత గ్రామసభను నిర్వహించారు.ఈ సందర్భంగా గతంలో గ్రామంలో రీ సర్వే పారదర్శకంగా నిర్వహించకపోవడంతో భూసమస్యలు పెండింగ్ లోఉన్నాయని అధికారులు ప్రజాప్రతినిధులు దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లడం జరిగింది. దీంతో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు గ్రామంలో రెవిన్యూసదస్సులు నిర్వహించి పెండింగ్‌లో ఉన్నటువంటి భూసమస్యలను వినతి రూపంలో గ్రామస్తులు ఇన్‌చార్జి తాహసిల్దారు ఫెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను విచారించి పారదర్శకంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీనాయకులు తలపన్నేని జయంతిలునాయుడు,రెవిన్యూ అధికారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## కుల్లూరు విద్యార్ధి అచ్యుత అనీల్‌కి డాక్టర్ ప్రధానం



కలువాయి అక్టోబర్ 26 ప్రభాతవార్త కలువాయి మండలం కుల్లూరు గ్రామానికి చెందిన అచ్యుత అనీల్‌కి జెఎన్టీయు ఏ అనంతపురం యూనివర్సిటీడాక్టర్ ప్రధానం చేశారు. అనీల్ కుల్లూరులోని ప్రాదమిక,ప్రాథమికోన్నత జూనియర్ కళాశాలలో విద్యనభ్యసించి అనంతరం బిటెక్ శ్రీ వెంకటేశ్వరా యూనివర్సిటీలో పూర్తి చేశారు.ప్రస్తుతం జెఎన్టీయు ఇంజనీరింగ్ సివిల్ విభాగం పరిశోదన చేసి డాక్టర్ పొందారు. ప్రొఫిసర్ కె.చంద్రశేఖర్‌రెడ్డి,ఆర్.భవానీ పర్యవేక్షణలో గ్రౌండ్ వాటర్ అనే అంశంపై పరిశోదన చేసి డాక్టర్ పొందారు. నెల్లూరు జిల్లా కుళ్ళూరు గ్రామానికి చెందిన అనీల్ తిరుపతిలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో హెచ్ఒడి,అసిస్టెంట్ ప్రొఫిసర్‌గా ప్రస్తుతం పని చేస్తున్నారు.అచ్యుత ఆనంద్ దుర్గాల ప్రథమ కుమారుడు అచ్యుత అనీల్‌ని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు బంధుమిత్రులు వారి కుటుంబసభ్యులతో పాటు మాజీ ఎంఎల్‌సి మాదాసు గంగాదరం నళినమ్మలు అభినందించారు.

## వాసిరెడ్డి పద్మా.. ఆత్మ విమర్శ చేసుకో



**కోట, అక్టోబర్ 25 ప్రభాతవార్త** వైసీపీ పాలనలో మహిళా ఛైర్మన్‌గా పనిచేసిన వాసిరెడ్డి పద్మ ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని గూడూరు నియోజకవర్గం వైసీపీ యువత అధ్యక్షుడు చిల్లకూరు సాయిప్ర సాద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విద్యానగర్‌లో విలేఖరులతో మాట్లాడుతూ వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో అన్నీ పదవులు పొంది.. నేడు తన స్వార్థ రాజకీయాల కోసం వైసీపీని వీడిపోవడం మంచిది కాదన్నారు. ఆమె పార్టీని వీడిన అనంతరం పార్టీపై బురదజల్లడం మంచిది కాదన్నారు.

## జననివాసాల మధ్య మద్యం షాపులను తొలగించాలి

కోట, అక్టోబర్ 25 ప్రభాతవార్త కోట మండలంలో జన నివాసాల మధ్య మద్యం షాపులను ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఆయన కోటలో విలేఖరులతో మాట్లాడుతూ కోట పంచాయతీ పరిధిలో నాలుగు షాపులను ఏర్పాటు చేశారని చెప్పారు. ప్రతి షాపుకు వ్యాపార కూడళ్లు, బస్టాపులు, కల్యాణ మండపాలు, హాస్పిటల్‌కు చేరువలో ఏర్పాటు చేశారని అన్నారు. దాదరాయగుంట వద్ద ఏర్పాటు చేసిన షాపుకు కొక్కుపాడు, తిమ్మానాయుడుపాలెం తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు వేచి ఉండే ఆటో స్టాండ్, నివాస గృహాలు, సచివాలయ సముదాయం ఉందన్నారు. నల్లపరెడ్డి గోపాల్‌రెడ్డి బొమ్మ వద్ద ఏర్పాటు చేసిన షాపు పక్కనే లక్ష్మీనారాయణ హాస్పిటల్, చిన్నపిల్లల హాస్పిటల్, రెడ్డిసంఘ భవన్, సూపర్ మార్కెట్ ఉండటం వల్ల ప్రజల రాకపోకలు ఉంటాయన్నారు. కోట క్రాస్‌రోడ్డులో గూడూరు, నాయుడుపేట, వాకాడు తదితర ప్రాంతాలకు రాకపోకలు చేసే ప్రజలకు కూడలిలో వంద మీటర్ల లోపే రెండు బ్రాందీషాపులు ఉన్నాయన్నారు. వివిధ విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలకు విద్యార్థులు, ఉద్యోగులు రాకపోకలు సాగిస్తుంటారని తెలిపారు. ఈ నాలుగు మద్యం దుకాణాలను ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్నారని ఆరోపించారు. ఈ షాపుల వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందన్నారు. అధికారులు నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న షాపులపై చర్యలు తీసుకోవాలని ఆ దుకాణాలకు లైసెన్సులు మంజూరు చేయకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## వైసీపీ గూండాయిజం చేస్తే ఊస్తూ ఊరుకోం



**కోట, అక్టోబర్ 25 ప్రభాతవార్త** పెళ్లకూరు మండల వైసీపీ నాయకులు కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి గూండాయిజం చేస్తే టిడిపి నాయకులు, కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని కోట మండల టిడిపి అధ్యక్షులు మద్దాలి సర్వోత్తమరెడ్డి, టిడిపి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ అన్నారు. శుక్రవారం స్థానిక టిడిపి నాయకులు సర్వోత్తమరెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. తమ నాయకుడు గంగాప్రసాద్‌పై నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. సత్యనారాయణరెడ్డి శవ రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఇసుక, మద్యం, భూకబ్జాలు, అవినీతి అక్రమాలకు పాల్పడింది మీరేనని విమర్శించారు. నియోజకవర్గంలో మద్యం దుకాణాల విషయంలో తెలుగుదేశం పార్టీ పారదర్శకంగా వ్యవహరించిందని అన్నారు. మద్యం దుకాణదారులను బెదిరించామని ఆరోపించడం తగదన్నారు. మేము బెదిరించి ఉంటే మీ పార్టీ వారికి ఒక్క షాపు కూడా దక్కేది కాదని అన్నారు. 40 ఏళ్ల చరిత్ర కలిగిన తెలుగుదేశం పార్టీ ప్రస్థానం ఎంతో క్రమశిక్షణ కలిగి ఉందని గుర్తు చేశారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే ప్రతీకార చర్యలుంటాయని అన్నారు. ఈ సమావేశంలో నెల్లూరు మోహన్‌రెడ్డి, తూపిలి రాధాకృష్ణారెడ్డి, మధుయాదవ్, మర్రి పోలయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయపాళెం పంచాయితిలో పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్ రెడ్డి



**కావలి రూరల్, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం సర్వాయపాళెం పంచాయితి సర్పంచ్ ఇస్సా రాపు యానాది మరియు సర్వాయపాళెం పంచాయితి కోనేటిపాళెం గ్రామ వైయసార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు జంపాని సుధాకర్‌లు అనారోగ్యకారణంగా వారి స్వగృహ మునుందు విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా శుక్రవారం కావలి నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి, కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించి అనారోగ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చెన్ను ప్రసాద్‌రెడ్డి, కుందుర్తి కిరణ్‌కుమార్ మరియు రూరల్ మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కును అందచేసిన ఎమ్మెల్యే దగుమాటి



**కావలి, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** ముందస్తు ఆర్థిక సహాయం (లెటర్ ఆఫ్ క్రెడిట్) క్రింద ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వచ్చిన రెండు లక్షల పదిహేడువేల రెండువందల రూపాయల చెక్కును కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృ ష్ణారెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు శుక్రవారం అందచేశారు. కావలి ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే దగుమాటి ఈ చెక్కును అందచేశారు. కావలి మున్సిపాలిటి పరిధిలోని చౌదరిపాళెంకు చెందిన వృద్ధురాలు గొంది రామలక్ష్మమ్మ గత రెండు సంవత్సరాలుగా మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్నారు. దీంతో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డిని బాధిత కుటుంబ సభ్యులు కలిసి మోకాళ్ల మార్పిడి చికిత్సకు ముందుస్తుగా ఆర్థిక సహాయం ఇప్పించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే దగుమాటి వెంటనే ముఖ్యమంత్రి సహాయనిధికి వారి వివరాలు పంపి శస్త్ర చికిత్సకు అవసరమైన చెక్కును వారికి అందేలా చేశారు. కావలి నియోజకవర్గ ప్రజల బాగోగులు చూసుకుంటున్న కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డికి, ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా కుటుంబ పెద్దగా అండగా ఉంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## కావలి రైల్వే కన్సల్టేటివ్ కమిటి సభ్యుడుగా బిజెపినేత రమణారెడ్డి



**కావలి, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** కావలి పట్టణానికి చెందిన బిజెపి సీనియర్ నేత ప్రముఖ న్యాయవాది పాతపాటి వెంకటరమణారెడ్డిని విజయ వాడ రైల్వే డివిజన్ పరిధిలోని కావలి రైల్వే కన్సల్టేటివ్ కమిటి సభ్యునిగా నియమించారు. ఈ సందర్భంగా శు క్రవారం బిజెపి, జనసేన నేతలు రమ ణారెడ్డిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి కావలి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, జనసేనపార్టీ జిల్లా కార్యదర్శి సమ్మన వెంకటసుబ్బయ్యలు మాట్లాడుతూ కావలి రైల్వేస్టేషన్ అభివృద్ధికి పాటుపడాలని వారు కోరారు. దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిశెట్టి నరేంద్ర, పట్టణ ప్రధానకార్యదర్శి మంద కిరణ్‌కుమార్, కూరాకుల సవీంద్ర, దేవండ్ల రాకేష్, జనసేనపార్టీ సీనియర్ నాయకులు పాలడుగు వెంకటేశ్వర్లు, 29వ వార్డు ఇన్‌చార్జి జాని, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి



**వరికుంటపాడు, అక్టోబర్25, ప్రభాతవార్త:** రెవెన్యూ పరంగ నెలకొనివున్న సయస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని డిప్యూటి తహసిల్‌దార్ చెంచయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని కాంచెరువు గ్రామంలో రీసర్వే గ్రామసభను నిర్వహిం చారు .రీసర్వేలో రైతులకు ఏమైన సమస్యలువుంటే తమకు లిఖితపూర్వకంగ అర్జీలు ఇస్తే వాటిని పరిశీలించి పరిష్కారం చూపుతామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగ రైతులనుంచి అర్జీలు స్వీకరించారు. అలాగే దేవాలయ భూములకు సంబంధించి గ్రామస్తులు పలు రికార్డులను డిటి ద్వార భూముల గుర్తింపును అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ విష్ణు, విఆర్ఒ నారాయణ, గ్రామ సర్వేయర్లు కొండయ్య, నాయబ్, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నేతలతో నెల్లూరుకు తరలివెళ్లిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి



**కావలి, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా వైసిపి పార్టీ పిలుపుమేరకు వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి, కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి శుక్రవారం తన నివాసంనుంచి వైసిపి నేతలతో నెల్లూరుకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ జిల్లాలో భవననిర్మాణ కార్మికులు, ప్రజలు ఎదుర్కొంటున్న యిసుక సమస్యపై నెల్లూరు విఆర్‌సి సెంటర్‌వద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహంవద్ద నిరసన ర్యాలి జరుగుతుందన్నారు. ఈ ర్యాలిలో పాల్గొని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందచేస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి వెంట కావలి పట్టణ, మండల వైసిపి నేతలు భారీగా తరలివెళ్లారు.

## ఆయుర్వేద వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి




**కోవూరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** ఆయుర్వేదంలో అనేక రకాలైన మొండి రోగాలను నయం చేసే మందులు ఉన్నాయని, వాటిని ప్రజలు పూర్తిస్థా యిలో సద్వినియోగం చేసుకోవాలని ఆయుర్వేద వైద్యులు డాక్టర్ గంగాధర్ అన్నారు. కోవూరు మండలం రామ న్నపాలెం పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాలలో 9వ జాతీయ ఆయుర్వేద రోజును పురస్కరించుకుని వారం రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాల సందర్భంగా శుక్రవారం గ్రామస్తులకు ఆయుర్వేదంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయుర్వేదంలో దీర్ఘకాలిక వ్యాధులు నయం చేసే మందులు ఉన్నాయన్నారు. ఇటీవల కరోనా కలంలో ఆయుర్వేద మందులద్వారా వారికి నయం చేయడమే కాకుండా వారిలో రోగ నిరోధక శక్తి గణనీయంగా పెంపుదల చేసేందుకు ఈ ఆయుర్వేద మందులు ఎంతగానో ఉపయోగపడ్డాయన్నారు. ప్రస్తుతం ఆయుర్వేద వైద్యశాలలో కీళ్ళ నొప్పులు, షుగర్, బీపీ, వాతం చిన్నపిల్లలకు సంబంధించిన వివిధ రకాల వ్యాధులను నయం చేసే మంచి విలువైన మందులు ఉన్నాయని, వీటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ కార్యాక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యులు డాక్టర్ హేమంత్ బాబు, సిబ్బంది శ్రీహరి, మల్లయ్య , ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఉదయగిరి మండలంలో గండిపాళెం రెసిడెన్షియల్ స్కూలులో ఉద్యోగ అవకాశాలు

**ఉదయగిరి, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** గండిపాళెం రెసిడెన్షియల్ పాఠశాలలో అతిధి ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులు చేసుకోండి. ఉదయగిరి రూరల్ గండిపాళెం లోని ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో అతిధి ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. తెలుగు పిజిటి, గణితం పిజిటి మరియు స్టాఫ్ నర్సు సిబ్బంది కావాల్సి వుందని తెలిపారు. 2018 డిఎస్సీ నియమ నిబంధనలు ప్రకారం ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 30వ తేదీ లోపు తమ వివరాలతో కూడిన అప్లికేషన్ ఫారం, అర్హతలు గల జిరెక్ట్ పత్రాలను పాఠశాలలో సమర్పించాలని కోరారు. జిల్లా ఉప విద్యాశాఖాధికారి ఆధ్వర్యంలో కమిటీ ద్వారా డెమో తరగతులు ఆధారంగా తీసుకొని ఎంపిక చేస్తారని ప్రిన్సిపాల్ తెలిపారు.

## లింగనిర్ధారణ చేస్తే కేసులు నమోదు



**నెల్లూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త-వైద్యం :** స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు లింగనిర్ధారణ పరీక్షలు చేసినట్లు తేలితే చట్టపరంగా కేసులు నమోదు చేసి, ఆయా స్కానింగ్ అనుమతులు రద్దు చేయడమే కాకుండా కేంద్రాలను సీజ్ కూడా చేస్తామని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డీఐఒ), పీసీ అండ్ పీఎన్డీ ఎక్ట్ నోడల్ అధి కారి డాక్టర్ ఉమామహేశ్వరి హెచ్చరించారు. డీఎంహెచ్ఓ డాక్టర్ పెంచలయ్య ఆదేశాల మేరకు శుక్రవారం నగరంలోని శిరీష్ స్కానింగ్ సెంటర్, రత్నసాయి దయాగ్నోస్టిక్ సెంటర్లను డాక్టర్ ఉమామహేశ్వరి డెమో అధికారి కనకరత్నంలతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడి రికార్డులు, నివేదికలు, ఫారమ్-ఎఫ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్ల వద్ద ధరల పట్టికను సైతం ప్రదర్శించాలని కోరారు. ప్రతి గర్భిణీ స్త్రీ వివరాలను ఆన్‌లైన్ పోర్టల్ నందు నమోదు చేసి ప్రతి నెల 2వ తేదీ లోపు జిల్లా వైద్యాధికారికి వివరాలతో కూడిన నివేదిక అందించాలని కోరారు. సకాలంలో నెలవారి నివేదికలు సమర్పించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వీరి వెంట హెల్త్ ఎడ్యుకేటర్ అశోక్ పాల్గొన్నారు.

## విద్యుత్‌కి అంతరాయం

**నెల్లూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త-వైద్యం :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 33/11 కేవీ ఏకే నగర్ సబ్ స్టేషన్ 11కేవీ పోలీసు కాలనీ ఫీడర్ నందు చెట్లకొమ్మల తొలగింపు కారణంగా రెవెన్యూ కాలనీ, పోలీసు కాలనీ పరిసర ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుండి ఉదయం 10.30 గంటల వరకు 33/11 కేవీ బీవీ నగర్ సబ్ స్టేషన్ పరిధిలోని 11 కేవీ వెంకటాద్రి ఫీడర్ నందు చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా మాగుంట లేఅవుట్ 8,9,10 వీధుల పరిసర ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని నెల్లూరు టౌన్ డివిజన్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## కలెక్టరేట్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మండల వైసీపీ నాయకులు



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా కలెక్టరేట్ ముందు జిల్లా వైఎస్సార్‌సీపీ పార్టీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణా, రేషన్ మాఫియాను అరికట్టాలని నిరసన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రులు, నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కందుకూరు వైసీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్‌తో పాటు ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు నన్నం పోతురాజు, మండల జేసీఎస్ కన్వీనర్ వెలిచర్ల ధనకోటి, మాజీ జడ్పీటీసీ కోటు కోటిలింగం, మాజీ హెచ్‌డీసీ మెంబర్ అమ్మనబోలు బ్రహ్మయ్య, జిల్లా ఐటీవింగ్ కార్యదర్శి కోటు కోటయ్య, సన్నబోయిన సుధాకర్, మానం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**వరికుంటపాడు, అక్టోబర్25, ప్రభాతవార్త:** వరికుంటపాడు మండలపరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం ఉదయం పదిన్నరకు స్తానిక ఎంపిడిఒకార్యాలయంలో జరుగుతుందని ఎంపిడిఒ వేణుగోపాల్‌రావు తెలిపారు. ఈ సమావేశం ఎంపిపి గవదకట్ల వెంకటలక్ష్మమ్మ అధ్యక్షతన జరుగుతుందని ఉపాదిహామీ పదకం, పారశుద్యం, విద్యా, వైద్యం తదితర అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు. కావున జట్‌పిటిసి సభ్యులు, ఎంపిటిసి సభ్యులు, గ్రామ సర్పంచ్‌లు, అన్నిశాఖల అదికారులు హాజరుకావాలని ఎంపిడిఒ కోరారు.

## ఘనంగా అంతర్జాతీయ కళాకారుల దినోత్సవం




**బుచ్చి అక్టోబర్ 26 ప్రభాతవార్త :** నారాయణపురం (దక్షణమిట్ట ) గ్రామ పాఠశాలలో శుక్రవారం డాక్టర్ చీదరాల చెన్నయ్య నేతృత్వంలో అంతర్జాతీయ కళాకారుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన కళారూపాలు, గుడ్డబొమ్మలు, తప్పెట్లు, పులి, సింహం, మాస్కులు ఆహుతిలిని అలరించాయి. ఈ సందర్భంగా డాక్టర్ చీదరాల చెన్నయ్య మాట్లాడుతు కెనడియన్ కళాకారుడు క్రిస్‌మాకుక్లూర్ 2004లో కళాకారుల దినోత్సవం ప్రారంభించారని అన్నారు. అత్యంత ప్రసిద్ధ కళాకారులలో ఒకరైన పాబ్లో పికాసో అక్టోబర్ 25 1881 వ సంవత్సరంలో జన్మించినందున కళాకారులు సమాజ చైతన్యానికి అందించిన సేవలకు గుర్తుగా అంతర్జాతీయ కళాకారుల దినోత్సవం జరుపుకుంటున్నట్లు ఆయన తెలిపారు. రాతపూర్వక రచనలకు చాలా కాలం ముందే కళ వచ్చింది, కళలు 64 అంటారు. కళాకారులు అనేక రకాలు నృత్యకారులు, రచయితలు, నటులు, సమసమాజానికి ఈ కళలు ఎంతగానో దోహదపడుతాయని అన్నారు. చరిత గతులను మార్చగల శక్తి కళాకారులకు ఉంటుందని అన్నారు. నిద్రపోతూ కనేది కళ, నిద్ర పోతున్న జాతిని మేల్కొలేది కళ కనుక విద్యార్దులలోని కళా తృష్ణను పాఠశాల స్దాయిలో గుర్తించి ప్రోత్సహాన్ని అందిస్తే, భవిష్యత్తులో గొప్ప కళాకారులుగా రాణించి దేశానికి గొప్ప పేరు ప్రఖ్యాతిని తీసుకొని వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో టీచర్ తుమ్మల కల్పన, పేరెంట్స్ కమీటి ఛైర్మన్ మోర్ల గోవర్దన్, సాగర్, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## వావిల్లో గ్రామసభ




**విడవలూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం భూముల సమస్యలపై పరిష్కారానికి కృషి చేస్తుందని తహశీల్దార్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. మండలం వావిళ్ళ రీ సర్వే గ్రామ సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో భూ సర్వే వలన రైతులు తక్కువ విస్తరణం వచ్చిందని కొందరు, హద్దులు మరాయని తదితర సమస్యల పరిష్కారానికి అర్జీలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో కావలి డివిజన్ ఇన్స్పెక్టర్ సర్వేయర్రాము, డిప్యూటీ తహశీల్దార్ సాయి చందు, రి సర్వే డిటి విజయ్ కుమార్, ఆర్ఐ సలీం, సర్వేయర్ మస్తాన్ భాష, సర్పంచ్ రాజ్యలక్ష్మి, టిడిపి నాయకులు చిన్న బాబు, ఎంపిటిసి తాత రామ, వీఆర్వో కుమార్, గ్రామ సర్వేయర్ ఎస్. అశోక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో పూడికతీత పనులు



**విడవలూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** రైతులు బాగుంటే అందరూ బాగుంటారని కోవూరు నియోజకవర్గంలో రైతన్నలకు అండగా నిలిచి సమస్యలను తెలిపిన వెంటనే మహిళా నాయకురాలు కోవురు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని మండల ఇంచార్జ్ అడపాల శ్రీధర్ రెడ్డి, ఆవుల వాసు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వరిణి, దండిగుంట వద్ద ఒకటవ నెంబర్ కాలువ వద్ద పూడిక తీత పనులకు జెసిబి సహాయంతో శుక్రవారం పూడికతీత పనులను ప్రారంభించామన్నారు. రైతన్నలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరిని, దండిగుంట, రామచంద్రాపురం రామతీర్థం తెలుగుదేశం పార్టీ నాయకులు ముద్దులూరు రాజా, చిన్నబాబు, కుదుముల మల్లికార్జున్ పాల్గొన్నారు.

## చిన్నపవనిలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి



**లింగసముద్రం, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** ప్రజల ఆరోగ్యం దృష్ట్యా పంచాయతీలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు టీడీపీ నాయకులు సోంపల్లి మనోహర్ తెలిపారు. శుక్రవారం మండలంలోని చిన్నపవని గ్రామంలోని అన్ని వీధుల్లో బ్లీచింగ్ ఫౌడర్ చల్లించి, మందును పిచికారి చేయించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున గ్రామంలోని అన్ని వీధుల్లో బ్లీచింగ్ ఫౌడర్ చల్లించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇళ్లల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకుని గ్రామ పంచాయతీకి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ జోగేశ్వరరావు, ఏఎన్ఎం మాధవి, పంచాయతీ కార్యదర్శి రసీద్ భాషా, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## 29న పొదలకూరులో రక్తదాన శిభిరం

**పొదలకూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పొదలకూరు సామాజిక ఆరోగ్య కేంద్రంచే సిఐ, ఎస్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేది మంగళవారం రక్తదాన శిభిరం నిర్వహిస్తున్నట్లు పొదలకూరు సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి తెలిపారు. యువత విరివిగా పాల్గొని రక్తదాన చేయాలని కోరారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈవ్ టీచింగ్, సైబర్ క్రైమ్ పై అవగాహన

**పొదలకూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** పొదలకూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఈవ్ టీచింగ్ - ర్యాగింగ్, సైబర్ క్రైమ్ పైన అవగా హన కార్యక్రమాన్ని నిర్వహి ంచా రు. పొదలకూరు ఎస్ఐ హనీఫ్, ప్రిన్సిపాల్ కె. లక్ష్మీ నారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ హనీఫ్ విద్యార్థులకు సైబర్ క్రైం పై ఈవ్ టీచింగ్ అనేవి నేరమని, ఎవరైనా తోటి విద్యార్థులపై ర్యాగింగుకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలుంటాయని భవిష్యత్తు కోల్పోతారని తెలిపారు. సమస్యలు ఎదురైనప్పుడు యువత దైర్యంతో ఎదుర్కోవాలే తప్ప ఆత్మహత్య అనేది సమస్యలకు పరిష్కారం కాదన్నారు. మాదకద్రవ్యాల బారినపడి విద్యార్థులు జీవితాలను నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు వెల్లడించారు. మాదవ ద్రవ్యాల నివారణలో భాగంగా ఎవరైనా క్రయ, విక్రయాలు జరిపినా లేదా సేవించినా కాల్ చేసి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. సోషల్ మీడియా వేధింపుల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అనవసర లింకులు షేర్ చేయకూడదని, తెలియని వ్యక్తుల ఫోన్ కాల్స్, లోన్ యాప్‌లు, ఇన్వెస్ట్మెంట్లు, ఎపికె ఫైల్స్, బెట్టింగ్ యాప్స్ లాంటి వాటితో మోసపోకూడదని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమం పాల్గొన్న వారు ఎన్ఎస్ఎస్‌పిఓ నాహిద్, జనార్ధన్, కాలేజీ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి పలుసమస్యలను తెలియచేసిన మొగిలి కల్లయ్య



**కావలి రూరల్, అక్టోబర్25 ప్రభాతవార్త :** కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డిని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పట్టణంలోని పలు సమస్యలను తెలియచేయడం జరిగింది. కావలి ట్రంకురోడ్డులో ఉన్న గిరిజన నక్కలవాళ్లకు ఐటిడిఎ ద్వారా ఫ్యాన్సీ వస్తువలు అమ్ముకుని జీవించేందుకు బంకులు ఏర్పాటుచేయాలని శివారుప్రాంతమైన 18వ వార్డు శివాలయం రోడ్డులో సెంటర్‌లైటింగ్ ఏర్పాటు చేయాలని బ్రహ్మంగారి గుడినుండి వింత రమణారెడ్డి ఇంటివరకు డ్రైనేజిని ఏర్పాటుచేయాలని తెలియచేయడం జరిగింది. ఈ సమస్యలన్నింటిని ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి సానుకూలంగా స్పందించి భరోసా కల్పించడం జరిగిందని మొగిలి కల్లయ్య తెలియ చేశారు.

## కొమరి శ్రీనును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**కావలి రూరల్, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం అన్నగారిపాలెం పంచాయితి వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టి నాయకులు కొమరి రాజు సోదరుడు కొమరి శ్రీను అనారోగ్యంతో హాస్పిటల్‌నందు చికిత్స పొంది నెల్లూరులోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా కావలి నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టి ఇన్‌చార్జి, కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి శుక్రవారం వారి నివాసానికి వెళ్లి కొమరి శ్రీనును పరామర్శించి అనారోగ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టి నాయకులు కనమర్లపూడి వెంకటనారాయణ, కుందుర్తి శ్రీనివాసులు, కొమరి రాజు మరియు వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టి నాయకులు పాల్గొన్నారు.

## వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డికి ఘన సన్మానం



**నెల్లూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త-వైద్యం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరక్టర్‌గా వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించిన విషయం విధితమే. శుక్రవారం నగరంలోని హరినాథపురంలో ఉన్న వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి నివాసంలో నగర, రూరల్ నియోజకవర్గానికి చెందిన రేషన్ షాపు డీలర్ల అసోసియేషన్ అధ్యక్షులు పాబోలు వెంకట సుబ్బయ్య పలువురు రేషన్ షాపు డీలర్లు ఆయనని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పట్టాబి .రామిరెడ్డికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలను అందజేసి ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా రేషన్ షాపు డీలర్ల సమస్యలను ఆయనకు వివరించారు. అనంతరం ఆయనకి శుభాకాంక్షలు తెలియజేశారు. దానికి స్పందించిన వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి ఆ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చాడు. ఈ సన్మాన కార్యక్రమంలో విజయ్ కుమార్, జావిద్, బాల సుబ్రహ్మణ్యం, చిన్ని సుబ్బరాయుడు, సీహెచ్ సుబ్బారావు, సీహెచ్ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు జేబీఆర్ విద్యార్థులు



కోవూరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త : కోవూరులోని జేబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పి. వెంకట మనోజ్, కె. విజయ్ జశ్వంత్, ఏ. కృష్ణ అనే విద్యార్థులు అండర్-19 బాక్సింగ్ విభాగంలో జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. ఈ మేరకు వారిని శుక్రవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పి. శ్రీహరి ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలో కూడా అత్యంత ప్రతిభ కనబరిచి నెల్లూరు జిల్లాకు మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు. అండర్19 విభాగంలో ఎంపికైన వీరు ఈ నెల 27,28,29 తేదీల్లో విజయవాడలో రాష్ట్ర స్థాయిలో జరగబోయే పోటీల్లో పాల్గొంటారని పాఠశాల ఫిజికల్ పీఈటీ సాయితేజ తెలిపారు.

## బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలి



**కోవూరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** సచివాలయాల్లో పనిచేసే ఉద్యోగులు వారికి కేటాయించిన విధులు , బాధ్యతలను సక్రమంగా నిర్వహించేలా తగు చొరవ తీసుకోవాలనిజిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి సచివాలయ ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ప్రతి ఉద్యోగికి ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం బాధ్యతలను నిర్వహించాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చూపడం మంచిది కాదన్నారు. ఈవోపీఆర్డీ శ్రీనివా సరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు ఉన్నారు.

## విద్యార్థుల్లో సేవాభావం, దేశభక్తి పెంపొందాలి



లింగసముద్రం, అక్టోబర్ 25, ప్రభాతవార్త పాఠశాల స్థాయి నుండి విద్యార్థుల్లో సేవాభాశం దేశభక్తి పెంపొందాలని ప్రధానోపాధ్యాయులు యు.మాధవరావు అన్నారు. శుక్రవారం లింగసముద్రం కేఆర్‌జడ్పీ హెచ్ స్కూల్ నందు స్కౌట్స్ విభాగాన్ని మాధవరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ భారత స్కౌట్స్ విభాగం జాతీయ విపత్తులు సంభవించినప్పుడు ప్రజలకు అనేక విధాలుగా సేవలందిస్తూ తోడ్పడుతున్నారని కొనియాడారు. అదే విధంగా మన పాఠశాల విద్యార్థులు కూడా అనేక సేవా కార్యక్రమాల్లో క్రమశిక్షణతో పాల్గొనాలని ఆకాంక్షించారు. స్కౌట్స్ విభాగానికి నాయకత్వం వహిస్తున్న ఉపాధ్యాయులు డి.మధుసూదన్‌రావు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రమేష్,పాఠశాల సహాయకులు ఎం.కొండయ్య, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బందిపాల్గొన్నారు.30మంది విద్యార్థులతో స్కౌట్‌విభాగాన్ని ప్రారంభించారు.

## రైతుల్లో మరింత అవగాహన పెంచేలా దృష్టి సారించాలి



**కోవూరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** వ్యవసాయ శాఖలో పనిచేసే గ్రామ వ్యవసాయ సహాయకులు వారికి కేటాయించిన విధులు, బాధ్యతలు సక్రమంగా నిర్వహించడమే కాకుండా రైతుల్లో పూర్తిస్థాయిలో సాగు ఖర్చులపై మరింత అవగాహన పెంచేలా దృష్టి పెట్టాలని జిల్లా వ్యవసాయాధికారిణి సత్యవాణి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం కోవూరు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ఎరువుల యాజమాన్యం, నీటి యాజమాన్యంతో పాటు షిఫార్సు చేసిన మోతాదులోనే ఎరువులు వాడుకునేలా దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా పొలంబడి కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహించి రైతుల్లో నూతన సాంకేతిక పద్ధతులపై అవగాహన కల్పించేలా చూడాలన్నారు. నెల్లూరు వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త లక్ష్మి మాట్లాడుతూ రబీ పంటకు అనుకూల వరి వంగడాలు అయిన ఆర్‌ఎన్ఆర్ 15048 రకం నవంబర్ 15 తరువాత నార్లు పోసుకునేలా రైతులకు వివరించాలన్నారు. అదేవిధంగా విచక్షణా రహితంగా పురుగుమందుల వాడకాన్ని తగ్గించేలా చూడాలన్నారు. నెల్లూరు జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మి మాధవి మాట్లాడుతూ వరిలో నీటి యాజమాన్యం మిత్ర పురుగుల రక్షణ, తదితర అంశాలపై రైతులకు పూర్తిస్థాయిలో విశదీకరించాలన్నారు. సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత మాట్లాడుతూ జీవామృతంను వరితో పాటు అన్ని పంటల విత్తనాలకు విత్తన శుద్ధి చేసుకోవాలని సూచించారు. జీవామృతం తయారు చేసేందుకు 5 లీటర్ల ఆవు పంచకం, ఐదు కిలోల ఆవు పేడ , కొంచెం మట్టి, 50 గ్రాముల సున్నంతో 20 లీటర్ల నీటిని కలిపి తయారు చేసుకోవాలన్నారు. 24 గంటలు అయిన తర్వాత 50 కిలోల విత్తనాలపై జీవామృతం చల్లి ఆరబెట్టి శుద్ధి చేసిన తర్వాత విత్తనాలను నీటిలో నానబెట్టి మొలక కట్టుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియ వలన విత్తనం ద్వారా వ్యాపించే తెగుళ్లను నివారించడమే కాకుండా మొలక శాతం బాగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు శివన్నారాయణ, వ్యవసాయాధికారిణి గీతామాధురి, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాలకు సంబంధించిన వ్యవసాయాధికారులు , ఏఈవోలు ఉన్నారు.

## స్పందన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన గ్రామ రెవెన్యూ అధికారులు స్పందనలో వచ్చే అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని సకాలంలో పరిష్కరించేలా దృష్టి పెట్టాలని తహసీల్దార్ నిర్మలానందబాబా అన్నారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాల గ్రామ రెవెన్యూ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా కులధృవీకరణ పత్రాలు, ఫ్యామిలీ సర్టిఫికేట్లు పరిశీలించే సమయంలో పారదర్శకంగా వాటిని చేపట్టి నివేదికను తయారు చేయాలన్నారు. అదేవిధంగా ప్రతి వీఆర్వో వారికి కేటాయించిన విధులు, బాధ్యతలను సక్రమంగా నిర్వహించి మండలానికి మంచిపేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఎస్‌కే నాజర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాకేష్, సీనియర్ అసిస్టెంట్ కిరణ్, తదితరులు ఉన్నారు.

## రక్షిత నీటి పథకాల్లో క్లోరినేషన్ క్రమం తప్పకుండా చేయాలి



**కోవూరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** జిల్లాలోని అన్ని రక్షిత నీటి పథ కాల్లో క్రమం తప్పకుండా క్లోరినే ష న్ చేసేలా సంబంధిత పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక చొరవ తీసు కోవాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి అన్నారు. కోవూ రులోని పంచాయతీ కార్యాల యాన్ని శుక్ర వారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం పట్ల పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఈ విషయంలో ప్రజల్లో కూడా అవగాహన కల్పించేలా దృష్టి పెట్టాల్సి న అవసరం ఉందన్నారు. వీటితో పాటు పంచాయతీ అభివృద్ధికి గానూ పన్నుల వసూళ్లపై కూడా దృష్టి పెట్టి సకాలంలో లక్ష్యాలను సాధించాలన్నారు. జిల్లాకు 15వ ఆర్థిక సంఘం నిధులు తొలివిడతగా 45 కోట్లు మంజూరు అయ్యాయని వీటికి సంబంధించి 2500 పనులకు గ్రామ సభలో ఆమోదం కూడా జరిగిందన్నారు. పంచాయతీ పాలకవర్గం కూడా గ్రామా ల్లో పర్యటిస్తూ ప్రజలకు పారిశుధ్యం పన్నుల వసూళ్ల తదితర విషయాలపై అవగాహన కల్పించాల్సి న అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు ఉన్నారు.

## పశుగణన పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**కావలి, అక్టోబర్ 25 ప్రభాతవార్త** అఖిలభారత పశుగణన పోస్టర్‌ను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి శుక్రవారం రాత్రి కావలి ఎమ్మెల్యే కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పశుగణన విషయ సేకరణకు మీ ఇంటికి వచ్చేవారికి సమగ్ర సమాచారం అందించాలని కోరారు.25వ తేదినుండి వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వరకు పశుగణన జరుగుతుందన్నారు. మన పశుసంపద తెలియడం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పశుసంవర్ధకశాఖకు బడ్జెట్ కేటాయింపులు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కావలి రూరల్ మండల అద్యక్షులు ఆవుల రామకృష్ణ, బొట్లగుంట హరిబాబునాయుడు, డిడి డాక్టర్ యన్.మల్లారెడ్డి, ఎడి డాక్టర్ రసూల్, డాక్టర్ లక్ష్మి శైలజ, డాక్టర్ కామేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటిని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.

## అల్లీపురం డంపింగ్‌యార్డ్ విషయంలో కార్మికులకు ప్రణాళికా బద్ధమైన సూచలను ఇవ్వాలి



**నెల్లూరు,అక్టోబరు25 ప్రభాతవార్త-విద్య :** నెల్లూరు రూరల్ పరిధిలోని అల్లీపురం డంపింగ్‌యార్డ్ విషయంలో నేతలు, కార్పోరేషన్ అధికారులు వారి కార్మికులకు ప్రణాళికా బద్ధమైన సూచలను ఇవ్వాలని జనసేన పార్టీ కోర్ కమిటీ సభ్యులు, జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని స్దానిక డంపింగ్‌యార్డ్‌ను ఆయన అధికారులతో కలిసి పరిశీ లించారు. గునుకుల మాట్లాడుతు చెత్తను డంపింగ్ యార్డులోకి తీసుకువెల్లాలంటే వాహనాల టైర్లు బురదలో దిగబడి పోతున్నాయని, చెత్తను సేకరించకుంటే నగరంలోనిడివిజన్ ఇన్‌చార్జ్‌లతో తమకు ఇబ్బందిగా ఉంటుందని మున్సిపల్ కార్మికులు వారి సమస్యలను తమ దృష్టికి తీసుకురావటం జరిగిందన్నారు. దీనిని వెంటనే మంత్రి నారాయణ దృష్టికి తీసుకువెల్లామని పేర్కొన్నారు. అవగానలోపం, పరిపాలన చేతకాక వైకాపాప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని, దీని నుండి కోలుకునేందుకు కొంత సమయం పడుతుందన్నారు. మంత్రి నారాయణ ఆధ్వర్యంలో త్వరలోనే వేస్ట్ ఎనర్జీ సిష్టమ్‌ను అందుబాటులోకి తీసుకురానున్నామని దీంతో చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం లబిస్తుందన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో నిధుల కొరతతో ఆగిన జిటిఎ, బయోమైనింగ్ విధానాలను కూడా ప్రారంభించాలని మంత్రి నారాయణకు విన్నవించామన్నారు. ప్రజా ప్రతినిధులు కూడా కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేల చూడాలన్నారు. నగరంలో చెత్త ఎక్కడ ఉన్నా వాటి నిర్మూలనకు తక్షణ చర్యలు చేపడుతున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ అధికారులు, జనసేన నాయకులు ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ వరదబాధితుల సహాయార్ధం అపుస్మా రూ.30లక్షల సేకరణ



**నెల్లూరు,అక్టోబరు25 ప్రభాతవార్త-విద్య** ఇటీవల ప్రకృతి ప్రకోపానికి గురై అల్లాడిన విజయవాడ వాసులను ఆదుకునేందుకు జిల్లా అపుస్మా శాఖ ఆధ్వర్యంలో అపుస్మా పాటశాలల నుండి రూ.30లక్షల రూపాయల నగదును సేకరించింది. ఈ మొత్తం నగదును అపుస్మా జిల్లా అధ్యక్షులు నేల నూతల శ్రీధర్, కోశాధికారి కృష్ణారావు, అపుస్మా సభ్యుల ఆధ్వర్యంలో అపుస్మా రాష్ట్ర సీనియర్ నాయకులు నేతాజీ సుబ్బారెడ్డికి చెక్కురూపంలో శుక్రవారం అందజేశారు. ఈ సందర్బంగా నేతాజీ సుబ్బారెడ్డి మాట్లాడుతు సోమవారం రాష్ట్ర అపుస్మా నేతల ఆధ్వర్యంలో ఈ మొత్తం నగదును ముఖ్యమంత్రి వర్యులు నారాచంద్రబాబు నాయుడుకు అందించటం జరుగుతుందన్నారు. సేవా కార్యక్రమాల్లో విద్యార్ధులకు కూడా భాగస్వాములను చేయ్యాలనే ఉద్దేశ్యంతో ఆలస్యమైనా విద్యార్ధుల సాయం కూడా తీసుకోవటం జరిగిందన్నారు. జిల్లాలోభారీగా నగదును సేకరించేందుకు కృషిచేసిన జిల్లా అధ్యక్షులకు , నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీధర్, కార్యదర్శి రామ్మోహన్‌రెడ్డి, కోశాధికారి కృష్ణారావు, ఉపాధ్యక్షులు వెంకటాద్రి, సహాయ కార్యిదర్శి అంకిరెడ్డి, జిల్లాలోని అన్నీ నియోజకవర్గాల అధ్యక్షులు తదితరులుపాల్గొన్నారు.

## అనుమానస్పందంగా వ్యక్తి మృతి



కొడవలూరు (విడవలూరు), అక్టోబర్ 25, ప్రభాతవార్త మండలం తలమంచి గ్రామం వడ్డీపాలెంలో నారాయణ (53) అనే వ్యక్తి మృతి చెందాడు. సిఐ సురేంద్రబాబు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రెండు రోజుల నుండి మృతుడు కనిపించడం లేదని ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుందని 100 కాల్‌కు సమాచారం ఇవ్వడంతో వెళ్లడం జరిగింది. ఇంటిలో కిటికికి ఉరి వేసుకుని అనుమానస్పదంలో మృతుడు ఉన్నాడు. పోస్టుమార్ధం నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అడ్వికేట్ పట్టా అందుకున్న కాకుమాని రవితేజాకి ఘన సన్మానం



**బుచ్చి అక్టోబర్ 26 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంకి చెందిన కాకుమాని రవితేజా లా పూర్తి చేసి పట్టా అందుకున్న సందర్బంగా ఆర్యవైశ్య యువజన సంఘం ,వాసవీక్లబ్ ఆద్వర్యంలో శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్బంగా సన్మాన గ్రహిత రవితేజా మాట్లాడుతు పేద ప్రజలకు ఉచితంగా న్యాయ సలహాలు ఇస్తు వారికి సహాయం చేయాలన్నది నా లక్ష్యమని అన్నారు. మానాన్న కాకుమాని సుధీర్ కోరిక మేరలా పూర్తి చేశానని చెప్పారు.ఈకార్యక్రమంలో వాసవీక్లబ్ జోన్ చైర్మన్ సొల్లేటిప్రభాకర్, చార్టెడ్ ప్రెసిడెంట్ తిరివీధి రాధాకృష్ణయ్య, డిస్టిక్ ప్రోగ్రామ్ ఆపీసర్ కారం శెట్టి ప్రసాద్,క్లబ్ ప్రెసిడెంట్ గాదం శెట్టి శ్రీనివాసులు, వాసవీక్లబ్ సెక్రటరీ మాలేపాటి రవికుమార్, ట్రెజరర్ బచ్చు సుబ్బారావు, యువజన సంఘం అ ద్యక్షులు ఇను గూరు సునీల్ కుమార్,దర్శి నితీష్‌గుప్తా,కృష్ణంకిరణ్, రాజా ఈశ్వర్, కనిగెల్పుల విశ్వనాద్, కాకుమాని సాయికృష్ణా, గునుపూడి మాలకొండయ్య,గుబ్బాసాయి, గుబ్బా చంద్రశేఖర్,అమర్తలూరు త్రినా ధ్ పాల్గొన్నారు.

## వాసవీక్లబ్ ఆద్వర్యంలో రక్తదాన శిబిరం



**బుచ్చి అక్టోబర్ 25 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం అంబేద్కర్ భవన్‌లో వాసవీక్లబ్ ఆద్వర్యంలో నోవా బ్లెడ్‌బ్యాంకు వారు రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ రక్తదాన శిబిరంలో పలువురు యువకులు రక్తదానం చేశారు.ఈకార్యక్రమంలో వాసవీక్లబ్ నిర్వాహకులు మాట్లాడుతు రక్తదానం ప్రాణదానంతో సమానమని,ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని వారు కోరారు.ఈకార్యక్రమంలో వాసవీక్లబ్ జోన్ చైర్మన్ సొల్లేటిప్రభాకర్, చార్టెడ్ ప్రెసిడెంట్ తిరివీధి రాధాకృష్ణయ్య, డిస్టిక్ ప్రోగ్రామ్ ఆపీసర్ కారం శెట్టి ప్రసాద్,క్లబ్ ప్రెసిడెంట్ గాదంశెట్టి శ్రీనివాసులు, వాసవీక్లబ్ సెక్రటరీ మాలేపాటి రవికుమార్, ట్రెజరర్ బచ్చు సుబ్బారావు, ఆర్యవైశ్య సంఘం ,యూత్‌నాయకులు ఇనుగూరు సునీల్, నోవా బ్లెడ్‌బ్యాంకు అనీల్, యువజన సంఘం అద్యక్షులు ఇనుగూరు సునీల్‌కుమార్,దర్శి నితీష్‌గుప్తా,కృష్ణంకిరణ్, రాజా ఈశ్వర్, కనిగెల్పుల విశ్వనాద్, గునుపూడి మాలకొండయ్య,గుబ్బాసాయి, గుబ్బా చంద్రశేఖర్, అమర్తలూరు త్రినాధ్ పలువురు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ ఫీల్డ్ ఇండోర్ ఆర్చరీలో గీతాంజలి విద్యార్థి ప్రతిభ



**కోవూరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల అనుబంధ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రథమ సంవత్సరం ఈసీఈ విద్యార్థి ఆర్. ఆదినారాయణ కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరులో ఈ నెల 20వ తేది జరిగిన సౌత్ జోన్ జాతీయ స్థాయి ఆర్చరీ పోటీల్లో ప్రథమ స్థానంలో గెలిచి బంగారు పతకం సాధించి తమ కళాశాల పేరు ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేశారని కళాశాల కార్యదర్శి ఎన్. సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక కళాశాల ఆవరణంలో శుక్రవారం జరిగిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు కేవలం చదువే కాకుండా క్రీడల పట్ల కూడా ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. కళాశాల కోశాధికారి వై. విజయశంకర్‌రెడ్డి మాట్లాడుతూ సౌత్ జోన్ పోటీల్లో విజేతగా నిలిచిన ఆదినారాయణ డిసెంబర్ నెలలో ఉత్తరాఖండ్ రాష్ట్రంలో జరగనున్న అఖిల భారత స్థాయి ఆర్చరీ పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారన్నారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అశోక్‌కుమార్ మాట్లాడుతూ ఆర్చరీ అనేది ఒక అరుదైన క్రీడ అని, ఈ క్రీడ వలన కంటి చూపు, ఏకాగ్రత, మెదడు చురుకుదనంగా పనిచేస్తుందన్నారు. తమ కళాశాల క్రీడలకు ఇస్తున్న ప్రాధాన్యతకు తమ విద్యార్థులు సాధిస్తున్న ఈ క్రీడా విజయాలే నిదర్శనమన్నారు. పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. మహేంద్రబాబు, విభాగాధిపతులు, విద్యార్థులు ఉన్నారు.

## ప్రసన్నకు అభినందనలు తెలిపిన మావులూరి



**ఇందుకూరుపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త** వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని నెల్లూరులోని ఆయన నివాసంలో ఇందుకూరుపేట మండల కన్వీనర్ జొన్నవాడ దేవస్థానం చైర్మన్ మావులూరిశ్రీనివాసులు రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పూల మొక్కని అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## వైభవంగా వీరాంజనేయస్వామి పునః ప్రతిష్టాపన



కలువాయి అక్టోబర్ 26 ప్రభాతవార్తకలువాయి మండలంలోని కుల్లూరు గ్రామంలో వెలసియున్న శ్రీ వీరాంజనేయస్వామి ఆలయ పునః నిర్మాణంలో భాగంగాజీర్ణోద్ధరణ అనంతరం శుక్రవారం మూల విగ్రహపీఠం,ఒంటి వాహనం,ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవాలను వేద పండితులు గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. మాజీ ఎంఎల్‌సి మాదాసు గంగాధరం నళినమ్మ వారి ఆద్వర్యంలో దేవాలయ జీర్ణోద్దరణ చేయగా అనంతరం ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాలను నిర్వహించారు. జరిగిన కార్యక్రమంలో భాగంగా గణపతి హోమం, పుణ్యాహవచనం, నవరత్నస్దాపన,యంత్రస్దాపన, శిలాధ్వజస్తంభ ప్రతిష్ట అనంతరం హోమ కార్యక్రమాలలో భాగంగా మన్యు సుక్త హోమం ,పూర్ణహుతి నిర్వహించగా భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.మధ్యహ్నం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. అనంతరం అంజని పుంవాసులు గ్రామస్తులు సేవా ట్రస్టు చైర్మన్ చల్లా సీతారాము కమలా దంపతులు కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఆంజనేయస్వామి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది.

## నల్లపరెడ్డికి అభినందనీయం



విడవలూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా మాజీ, మంత్రి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డిని నియమించడంతో నెల్లూరులోని ఆయన నివాసంలో రాష్ట్ర ఆప్కాఫ్ మాజీ చైర్మన్ కొండూరు అనిల్‌బాబు, పొన్నాల కృష్ణారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు జడ్పి ఏడవ స్థాయి సంఘ సమావేశాలు



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త** జిల్లా ప్రజా పరిషత్ నూతన కార్యాలయంలో ఈ నెల 26న జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో జడ్పి 7 స్థాయి సంఘ సమావేశాలు జరుపుకుంటున్నట్టు జిల్లా పరిషత్ సిఈవో మోహనరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ స్థాయి సంఘ సమావేశంలో ప్రణాళిక, ఆర్థిక, పనుల విషయములు, గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయ, విద్యా, వైద్య ఆరోగ్య, స్త్రీ శిశువు సంక్షేమ, సాంఘిక సంక్షేమ తదితర విషయంపై సమావేశం ఉంటుందని జడ్పి సిఈవో, మోహన రావు ఓ ప్రకటనలో తెలిపారు.